మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 202 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 21-10-2026 పేజీలు 15 వేల 5/-

కొలంబియాలో బంగారు గని కూలి 14 మంది మృతి



న్యూఢిల్లీ, అక్టోబర్ 20 :మీడియా టుడే

నైరుతి కొలంబియాలో విషాదం చోటుచేసుకుంది. శాంటా బార్బరా డి ఇస్కువాండే మునిసిపాలిటీ పరిధిలోని చంబేరో సెక్టార్‌లో బంగారు గని కూలిపోయి 14 మంది చనిపోయారు.

ఈ విషయాన్ని స్థానిక అధికారులు సోమవారం తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని అధికారులు, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గనిలో ఇరుక్కున్న వారిని బయటకు తీశారు. గాయపడిన ఏడుగురిని ఆసుపత్రికి తరలించారు. 12 నుంచి 15 మంది ఆచూకీ తెలియరాలేదని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. శాంటా బార్బరా డి ఇస్కువాండే దట్టమైన అడవుల్లో ఉండడంతో కమ్యూనికేషన్‌కు ఇబ్బంది కలుగుతోందని చెప్పారు. బంగారు గనిని అక్రమంగా నిర్వహిస్తున్నారని, కొలంబియాలోని గ్రామీణ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా గనులు నిర్వహించడం సర్వసాధారణంగా మారిందని వెల్లడించారు. అలాంటి చోట్ల సరైన భద్రతాపరమైన మౌలిక సౌకర్యాలు ఉండవని, దీంతో తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రమాదం జరిగినా కూడా ప్రాణాలు కాపాడేందుకే ప్రాధాన్యం ఇస్తామని అధికారులు చెప్పారు. కాగా.. నారినో కొలంబియాలోని పోలికార్పా మునిసిపాలిటీలో ఈ ఏడాది ఆగస్టు 13న కూడా ఇలాంటి ప్రమాదమే సంభవించింది. ఆ ప్రమాదంలో 13 మంది చనిపోయారు.

సూర్యాపేట సూపర్ మార్కెట్‌లో పేలిన గ్యాస్ సిలిండర్..



సూర్యాపేట, అక్టోబర్ 20: మీడియా టుడే

దసరా పండుగ వేళ సూర్యాపేట పట్టణంలో భారీ పేలుడు కలకలం రేపింది. స్థానిక పీఎస్సార్ సెంటర్‌లోని శ్రీసాయి సూపర్ మార్కెట్‌లో గ్యాస్ లీక్ కారణంగా సిలిండర్ పేలినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో సూపర్ మార్కెట్ తీవ్రంగా ధ్వంసమైంది. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. భారీ శబ్దంతో ఈ గ్యాస్ సిలిండర్ పేలడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం సంభవించిందని సూపర్ మార్కెట్ నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా? అని పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఎర్రవెల్లిలో మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో ఘనంగా దసరా వేడుకలు



సిద్ధిపేట, అక్టోబర్ 20: మీడియా టుడే

జిల్లాలో ఎర్రవెల్లిలోని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో మంగళవారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. వేద పండితుల సమక్షంలో కేసిఆర్ వాహన, ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ భార్య శోభ, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆయన భార్య శైలిమ, కుమారుడు హిమాన్ష రావుతోపాటు పార్టీలోని పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శమీ వృక్షానికి కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి మాజీ సీఎం కేసీఆర్ వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

అనైతిక చర్యకు పాల్పడ్డారని బంగ్లా జంటకు సౌదీలో ఉరిశిక్ష అమలు!



న్యూఢిల్లీ, అక్టోబర్ 20 :మీడియా టుడే

మక్కా మసీదు నగరంలో అనైతిక చర్యకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఒక బంగ్లాదేశీ జంటను ఈనెల 14న సౌదీ అరేబియా ప్రభుత్వం ఉరితీసింది. వారు అనైతిక చర్యకు పాల్పడ్డారని కోర్టు ఆ జంటను దోషిగా తేల్చింది. తజిర్(ఇస్లామిక్ చట్టాల్లో ఒకటిది) చట్టం ప్రకారం.. వారు నేరానికి పాల్పడ్డారని న్యాయాధికారులు నిర్ధారించారని సౌదీ అంతర్గత మంత్రిత్వశాఖ తెలిపింది. బంగ్లాదేశీ జంట అనైతిక చర్యకు పాల్పడడం వల్లే వారిని ఉరితీశారని ఆ శాఖ వెల్లడించింది. అయితే, ఆ జంట పాల్పడిన అనైతిక చర్య ఏమిటో ఆ శాఖ స్పష్టంగా వెల్లడించలేదు. అలాగే, తమ పౌరులను ఉరితీసిన విషయాన్ని సౌదీ ప్రభుత్వం తమకు సమాచారం ఇవ్వలేదని బంగ్లాదేశ్ తెలిపింది. సౌదీ ప్రెస్ ఏజెన్సీ వెల్లడించిన వివరాల ప్రకారం.. నజ్రుల్ ఇస్లాం అబ్దుల్ బషీర్, సితి అక్తర్‌లను బంగ్లాదేశీయులుగా గుర్తించినట్టు అంతర్గత మంత్రిత్వశాఖ పేర్కొంది. అయితే వారు భార్యాభర్తలా అన్నది తెలియరాలేదు. ఇటీవలే మక్కా మసీదులో ఆ జంట అనైతిక చర్యకు పాల్పడిందని ఆ శాఖ తెలిపింది. దీంతో భద్రతా అధికారులు వారిని అరెస్ట్ చేసి దర్యాప్తు జరిపి అభియోగాలు మోపారు. తర్వాత వారిద్దరినీ కోర్టులో ప్రవేశపెట్టారు. అధికారులు వారిపై మోపిన అభియోగాలను కోర్టు ధ్రువీకరించింది. తర్వాత ఆ జంటకు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈనెల 14న వారిని ఉరితీసినట్లు సౌదీ అంతర్గత మంత్రిత్వశాఖ వెల్లడించింది. మరోవైపు తమ దేశ పౌరులను సౌదీ ప్రభుత్వం ఉరితీయడంపై బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. కాగా.. మక్కా మసీదు లోపల ఆ జంట ముద్దుపెట్టుకుని ఉంటారని సోషల్ మీడియాలో పలువురు భావిస్తున్నారు.

జింక మాంసం కలకలం..ముగ్గురి అరెస్ట్



హైదరాబాద్, అక్టోబర్ 20: మీడియా టుడే

కర్ణాటక అడవుల్లో జింకలను వేటాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు వ్యక్తులను మలక్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. వాహన తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన కార్లను తనిఖీ చేయగా, నిందితుల వద్ద జింక మాంసం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. జింకలను వేటాడేందుకు నిందితులు కర్ణాటక అడవులకు వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

వన్యప్రాణుల వేటకు సంబంధించి నిందితుల పాత్ర, వేట జరిగిన ప్రదేశం, ఇతర వివరాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాహన తనిఖీల సందర్భంగా జింక మాంసం బయటపడటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. వన్యప్రాణుల వేటకు పాల్పడటం చట్టరీత్యా నేరం కావడంతో పోలీసులు కేసును తీవ్రంగా పరిగణిస్తున్నారు.

తుపాకీ, బుల్లెట్లు, నైట్ విజన్ పరికరాలు స్వాధీనం..

అరెస్టైన ముగ్గురు నిందితుల నుంచి పోలీసులు తుపాకీ, ఎనిమిది బుల్లెట్లు, నైట్ విజన్ టెలిస్కోప్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అడవుల్లో జంతువుల కదలికలను గుర్తించేందుకు నైట్ విజన్ పరికరాలను ఉపయోగించారా అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. నిందితుల వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభించడంతో ఈ వేట వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉందా అనే అంశంపైనా దృష్టి సారించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను పరిశీలిస్తూ.. నిందితులు ఎక్కడి నుంచి జింక మాంసాన్ని తీసుకొచ్చారు, వేటలో ఉపయోగించిన ఆయుధాలకు సంబంధించిన అనుమతులు ఉన్నాయా అనే వివరాలను సేకరిస్తున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి ఖరారు



వరంగల్,అక్టోబర్ 20: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించ డంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించను న్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల బాధ్యతలనూ తెలంగాణ రక్షణ సేన ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో పట్టభద్రుల మద్దతు కూడగట్టేందుకు పార్టీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది, అభ్యర్థి ప్రచారాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది మరింత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రక్షణ సేన నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేరు ఖరారు కావడంతో వరంగల్-ఖమ్మం-నల్లగొండ రాజకీయాల్లో ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

సీఎం రేవంత్‌తో మధు యాష్కీ భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 20: మీడియా టుడే



ఇటీవల ఆలిండియా ప్రొపెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుయాష్కీగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని ఎంసీహెచ్చార్డీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుయాష్కీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తదితర అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్న అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైంది. అలాగే ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని సీఎం మధుయాష్కీకి హామీనిచ్చారు.

ప్రతిభకు వైకల్యం అడ్డురాదని నిరూపిస్తూ పారా గేమ్స్ లో స్వర్ణ పతకం సాధించిన

- తెలంగాణ యువ అథ్లెట్ జీవాంజి దీప్తి ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 20: జపాన్‌లో జరుగుతున్న ఆసియా పారా గేమ్స్ 2026లో మహిళల 400 మీటర్ల ౩20 రేసును 56.36 సెకన్లలో పూర్తి చేసి రికార్డు సృష్టించి, స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ ముద్దుబిడ్డ దీప్తి జీవాంజికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.దీప్తి సాధించిన ఈ చారిత్రాత్మక విజయం దేశవ్యాప్తంగా ఉన్న ఎందరో పారా అథ్లెట్లకు, యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని దీప్తి నిరూపించారని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో అంతర్జాతీయ పతకాలు సాధించి, తెలంగాణ, భారతదేశ కీర్తిప్రతిష్ఠలను అంతర్జాతీయ వేదికలపై చాటాలని ఆకాంక్షించారు.గతంలో కూడా ప్రతిభకు వైకల్యం అడ్డురాదని నిరూపిస్తూ పారాలింపిక్స్ 2024లో పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్ జీవాంజి దీప్తి ని సెప్టెంబర్ 7,2024 నాడు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సత్కరించారు. విశ్వ వేదికపై సత్తా చాటిన పారా అథ్లెట్ దీప్తికి గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, 1 కోటి రూపాయల నగదు బహుమానం, వరంగల్‌లో 500 గజాల స్థలం, కోచ్ నాగపురి రమేష్ కు రూ. 10 లక్షలు బహుమతిగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అప్పుడు అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.తమకు అందిస్తున్న ప్రోత్సాహంపై దీప్తి జీవాంజి, కోచ్ రమేష్‌లు సీఎంగారికి కృతజ్ఞతలు తెలియజేశారు .

పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు

-గ్రామ పరిశుభ్రతలో కార్మికుల సేవలు అభినందనీయం

మర్కుక్ అక్టోబర్ 20మీడియా టూ డే ఃి
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో ని మార్కుక్ గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం నూతన దుస్తులు అందజేశారు. గ్రామ సర్పంచ్ రాణి మల్లేశం, ఉపసర్పంచ్ సాయిని మహేష్, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని సర్పంచ్ రాణి మల్లేశం పేర్కొన్నారు. నిత్యం వీధుల శుభ్రత చెత్త సేకరణ పరిసరాల పరిశుభ్రత వంటి పనులతో ప్రజారోగ్య పరిరక్షణకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పండుగ వేళ కార్మికులకు కొత్త దుస్తులు అందజేయడం ద్వారా వారిలో ఆనందాన్ని నింపడంతోపాటు వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం సంతోషకరమని తెలిపారు.గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎంతో ముఖ్యమని,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సతీష్ గౌడ్, కల్పన రాజు,నాయకులు మాధవరెడ్డి,నాగిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కొండారెడ్డిపల్లిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 20): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో భాగంగా, గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన..టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఽ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం. ప్రజారోగ్య పరిరక్షణకు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల బలోపేతానికి ఈ కేంద్రం ఎంతగానో దోహదపడనుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం. ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.

కొండారెడ్డిపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన సీఎం దంపతులు

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 20): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి తన స్వగ్రామానికి విజయదశమి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేరుకుని గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు సీఎంకు అందించారు. సీఎం రాక సందర్భంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి సాయంకాలం జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి గ్రామంలోని జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించే రాత్రికి హైదరాబాద్కు చేరుకుంటారని అధికారులు తెలిపారు.



కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 20): నాగర్ కర్నూల్ జిల్లా, వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో నిర్వహించే విజయదశమి (దసరా) పండుగ ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంగళవారం హెలికాప్టర్ ద్వారా తన స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్లు బి చేన్నయ్య, దేవ సహాయం, ఇతర ప్రజాప్రతినిధులు పూల బొకేలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.





ప్రభుత్వ స్థలంలో డబ్బా కొట్టుతో ఆక్రమణ యత్నం!

పట్టించుకోని మున్సిపల్ అధికారులు.. పాత గ్రంథాలయ స్థలాన్ని కాపాడాలని ప్రజల డిమాండ్

కోట్ల రూపాయలు ఖరీదు చేసే భూమిని కాపాడాలని వార్డు ప్రజలు కోరుకుంటున్నారు



కోదాడ, అక్టోబర్ 20 (మీడియా టుడే):
కోదాడ పట్టణంలోని 32వ వార్డులో ఉన్న పాత గ్రంథాలయ స్థలం ప్రస్తుతం ఆక్రమణ ఆరోపణలతో చర్చనీయాంశంగా మారింది. సదరు స్థలంలో డబ్బా కొట్టు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై గతంలో పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత అధికారులదేనని, అయినప్పటికీ ఈ వ్యవహారంపై నిర్లక్ష్యం వహించడం పట్ల వార్డు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
అధికారులు ఇప్పటికైనా స్పందించాలిఃపాత గ్రంథాలయ స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, స్థలం ప్రభుత్వానికి చెందినదో లేదో నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. ఆక్రమణ జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్

ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గేని కలిసిన నీలం


హామ్ తుమారే సాత్ హై మధు అంటూ నీలంను ప్రోత్సహించిన ఖర్గే

ఖర్గేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నీలం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 20 :
తెలంగాణలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయ అవకాశాలు కలిపించాలని ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ విన్నవించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా (కలబురగి) పరిధిలోని బుద్ధ విహార్ ట్రస్ట్ లో ఖర్గేను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం తెలంగాణ లో బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని, మరియు వివిధ అంశాలపై చాలా సేపు ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా చర్చించిన అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించిన ఖర్గే, హామ్ తుమారే సాత్ హై మధు అని నీలం మధును ప్రోత్సహించారు. అలాగే ఖర్గేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నీలం, ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు. 1 : మల్లికార్జున కర్గే తొ నీలం మధు

కొండారెడ్డి పల్లి లోనీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 20):
దసరా పండుగ సందర్భంగాతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తమ స్వగ్రామమైన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం, వంగూర్ మండలం, కొండారెడ్డిపల్లి గ్రామానికి విచ్చేయనున్న నేపథ్యంలో మంగళవారం గ్రామంలో చేపడుతున్న ఏర్పాట్లను టిపిసిసి ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఽ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిశీలించారు.అనంతరం దసరా పండుగను పురస్కరించుకుని గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలుతెలియజేస్తూ,రాష్ట్రప్రజలుసుఖసంతోషాలతో, యురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు..

జీవితంలో ఒక ఘోరమైన సంఘటనతో ప్రాణాలతో బయటపడి ప్రపంచ గొంతుకగా మారిన డాక్టర్ మాల్విక అయ్యర్ ప్రస్థానం

ప్రముఖ సామాజిక కార్యకర్త, వికలాంగుల హక్కుల ప్రతినిధి,

అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ మరియు అంగవైకల్యాన్ని జయించిన ధీశాలి మాల్విక అయ్యర్



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 20:
నిజం చెప్పాలంటే... కొన్నిసార్లు ఇదంతా చూసి నాకు చాలా అలసటగా అనిపిస్తుంది. మరో శస్త్రచికిత్స తర్వాత ఆసుపత్రి గదిలో కూర్చున్నప్పుడు, నా జీవితమంతా ఇలాగే ఆసుపత్రుల చుట్టూనే తిరుగుతుందేమో అన్న ఆలోచన మనసులోకి వస్తుంది. 13 ఏళ్ల చిన్న వయసు నుండి, రెండు కాళ్లను కోల్పోవడం వరకు, ఆపై కాళ్లకు తగిలిన తీవ్రమైన గాయాల వల్ల పదికి పైగా శస్త్రచికిత్సలు చేయించుకోవడం వరకు... నా శరీరం ఎంతో వేదనను అనుభవించింది అని డాక్టర్ మాల్విక అయ్యర్ తెలిపారు.అయితే, ఆ బాధ లేని విరామ సమయాల్లోనే నేను జీవితాన్ని వెతుక్కోవడం నేర్చుకున్నాను. నొప్పి కాస్త తగ్గినప్పుడు, పరిస్థితులు కుదుటపడినప్పుడు, ఆ మధ్యలో దొరికే రోజుల్లో సంతోషాన్ని వెతుక్కుంటాను. అప్పుడే నేను ప్రయాణాలు చేస్తాను, మోటివేషనల్ స్పీకర్‌గా వేదికపైకి ఎక్కుతాను, ఇతరులకు స్ఫూర్తినిచ్చే ప్రయత్నం చేస్తాను. నా ప్రియమైన వారిని దగ్గరగా హత్తుకుంటాను అని ఈరోజు అక్టోబర్ 20,2026 సోషల్ మీడియా ద్వారా డాక్టర్ మాల్విక తెలిపారు.సంతోషం అంటే బాధ పూర్తిగా లేకపోవడం కాదు; మనకు దొరికిన క్షణాల్లో మనం ఎంత ఉత్సాహంగా, ఎంత దృఢంగా జీవించగలమనేదే ముఖ్యం. నొప్పి లేని క్షణాలు ఇక ఎంతో కాలం ఉండవేమోనని కొన్నిసార్లు భయమేస్తుంది, అయినా సరే నేను ప్రయత్నిస్తూనే ఉంటాను. అవును, నేను అలసిపోయాను... కానీ, నాలో జీవనకాంక్ష ఇంకా బలంగానే ఉంది అని అన్నారు.

ప్రాణాలతో బయటపడిన వ్యక్తి నుండి ప్రపంచ గళంగా మారిన ప్రస్థానం:
కేవలం 13 ఏళ్ల వయసులో, మాల్విక ఒక భయంకరమైన బాంబు దాడి నుండి ప్రాణాలతో బయటపడింది. ఆ సంఘటన ఆమె జీవితాన్ని ఒక నష్టంగా నిర్వచించి ఉండాల్సింది, కానీ దానికి బదులుగా అది ఆమె అసాధారణమైన ఉన్నతికి నాంది పలికింది. బాధితురాలు అనే ముద్రకు పరిమితం కావడానికి నిరాకరిస్తూ, ఆమె ప్రాణాలతో బయటపడిన వ్యక్తిగా తన గుర్తింపును ఎంచుకుంది. రెండు చేతులు కోల్పోయి, కాలికి తీవ్రమైన నష్టం వాటిల్లిన తర్వాత --- నరాల పక్షవాతం, కీళ్లవాతం మరియు స్పర్శ కోల్పోవడం వంటివి --- ఆమె రెండు సంవత్సరాలు మంచానికే పరిమితమై, తన శరీరాన్ని మాత్రమే కాకుండా, తన ఆత్మస్థైర్యాన్ని కూడా పునర్నిర్మించుకుంది.ఆ తర్వాత జరిగింది అద్భుతం. కేవలం మూడు నెలల సన్నద్ధతతో, ఆమె తన 10వ తరగతి బోర్డు పరీక్షలు రాసి, అసాధారణమైన 97 శాతం మార్కులతో టాపర్‌గా నిలిచింది --- ఇది ఆమె క్రమశిక్షణకు మరియు అచంచలమైన సంకల్పానికి నిదర్శనం.నేడు, మాల్విక ప్రపంచ సమ్మిళిత ఉద్యమంలో ఒక ప్రముఖ గళంగా ఉన్నారు: ప్రెసిడెంట్ అవార్డు గెలుచుకున్న దివ్యాంగుల హక్కుల కార్యకర్త, సోషల్ వర్క్‌లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు.మరియు అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ప్రేరణాత్మక వక్త --- అంతేకాకుండా, TEDx వక్త, కార్పొరేట్ ట్రైనర్, MC మరియు సమ్మిళిత-ఫ్యాషన్ మోడల్‌గా ప్రాతినిధ్యం మరియు గుర్తింపును పునర్నిర్వచిస్తూనే ఉన్నారు. ఆమె ఇండియా ఇన్‌క్లూజన్ ఫౌండేషన్ సలహా మండలిలో కూడా సభ్యురాలిగా ఉన్నారు.నవంబర్ 2013 నుండి, అంటే 13 సంవత్సరాలకు పైగా, ఆమె వికలాంగుల హక్కులు, లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం, బాలల హక్కులు, సార్వత్రిక రూపకల్పన మరియు అందుబాటు వంటి అంశాల కోసం వాదిస్తున్నారు.

గుర్తింపులు ఉ పురస్కారాలు:
(1): భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు.(2): 2018లో భారత ప్రభుత్వం నుండి మహిళలకు ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారం 'నారీ శక్తి పురస్కార్' అందుకున్నారు.(3): ఐక్యరాజ్యసమితి (UN) వేదికపై ప్రసంగించారు.
(4):వరల్డ్‌ఎకనామిక్‌ఫోరమ్‌లోగ్లోబల్‌షేపర్‌గా సేవలందించారు.మోడలింగ్‌లో (Inclusive Fashion) కూడా రాణిస్తూ, వైకల్యం అనేది విజయానికి అడ్డుకాదని తన జీవితం ద్వారా నిరూపిస్తున్నారు.**విద్య ఉ డిగ్రీలు:**(1): ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్ చదివారు.(2): ఢిల్లీ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్ నుండి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు.(3): మద్రాస్ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్ నుండి సోషల్ వర్క్‌లో ఎం.ఫిల్, మరియు "వికలాంగుల పట్ల సామాజిక కళంకం" అనే అంశంపై పీహెచ్‌డీ (PhD) పట్టా పొందారు.(4): UGC-NET మరియు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (JRF) సాధించారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి వస్త్రాల పంపిణీ చేసిన గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ



పాలడుగులనాగరాజు,మీడియాటుడే,గీసుగొండ,అక్టోబర్20ః
మండలంలోని శాయంపేట(హ) గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ కారోబార్, పంచాయతీ సిబ్బంది దాడి శివకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీటీసీ,మాజీ ఉప సర్పంచ్,గ్రామ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయకు విజయదశమి శుభాకాంక్షలు తెల్పిన జర్నలిస్ట్ షానూర్



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 20/మీడియా టుడే:
మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని హైదరాబాద్‌లోని వారి నివాసంలో జనతా టీవీ రిపోర్టర్, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ బాబా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయకి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు.

విజయదశమి స్ఫూర్తితో చెడుపై మంచి విజయం సాధించాలి బండి రమేష్







కూకట్ పల్లి, అక్టోబర్ 20మీడియా టుడే ప్రతినిధి ఃి
విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఆ స్ఫూర్తితో సమాజంలో అన్యాయం అంతమై న్యాయం గెలవాలని తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ అన్నారు.సోమవారం సాయంత్రం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూసాపేట్ డివిజన్‌లోని గాంధీ బొమ్మ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్ ఆహ్వానం మేరకు బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేపీఎం గ్రౌండ్‌లో యంగ్‌స్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తూము మనోజ్ కుమార్ మిత్రమండలి ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించారు. ఆ తర్వాత పెరుమాండ్ల టింకు ఆహ్వానం మేరకు అంబేద్కర్ నగర్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూము సంతోష్ కుమార్, టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండీ చున్ను పాషా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సలీం, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీపేట్ చిన్నారావు, రాచమళ్ల శేఖర్ గౌడ్, తూము కొండల్ రావు, ఎండీ పాషా, కర్క నర్సింగ్ రావు, కుమార్ యాదవ్, తూము సచిన్, జుబెర్, మహేష్ యాదవ్, జాకీర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో ఘనంగా ధర్మ జెండా ఆవిష్కరణ



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 20/మీడియా టుడే:
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'సర్కార్ ధర్మ జెండా'ను ఆవిష్కరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ధర్మ జెండాను ఎగురవేసి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, కుల పెద్దలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అనంతరం 'అలాయ్ బలాయ్' నిర్వహించి పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ రామ్ భీష్మ గౌరవ వేతనమే దసరా కానుక

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 20)ఃి
పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలనే సంకల్పంతో డిండిచింతపల్లి గ్రామ సర్పంచ్ రామ్ భీష్మ మానవతా దృక్పథంతో ముందడుగు వేశారు. దసరా పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి తన గౌరవ వేతనాన్ని కానుకగా అందజేసి ఆదర్శంగా నిలిచారు.గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు అవసరమైన సేవలు అందించడం వంటి బాధ్యతలను వారు నిరంతరంనిర్వహిస్తున్నారని సర్పంచ్ రామ్ భీష్మ పేర్కొన్నారు. సిబ్బంది సేవలను గుర్తించి, దసరా పండుగను వారి కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో తన రెండు నెలల గౌరవ వేతనం రూ " 12,000 లను వారికి అందజేసినట్లు తెలిపారు.ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ, గ్రామ పంచాయతీ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం బాధ్యతగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల కోసం మాత్రమే కాకుండా, ప్రజలకు సేవలందించే సిబ్బందిని కూడా గౌరవించి ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సూచించారు.సర్పంచ్ రామ్ భీష్మ గారి ఔదార్యంపై గ్రామ పంచాయతీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు."పదవులు ప్రజల సేవ కోసం... ఆదాయం సమాజ శ్రేయస్సు కోసం" అనే భావనతో సర్పంచ్ రామ్ భీష్మ గారు తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

మార్కుక్ మండల వ్యాప్తంగా ఘనం విజయదశమి వేడుకలు



మార్కుక్అక్టోబర్ 20మీడియా టుడేః
మార్కుక్ మండల వ్యాప్తంగా విజయదశమి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. యువకులు, గ్రామస్తులు శమీ వృక్షం వద్ద జమ్మి పూజలు చేసి ఒకరికొకరు జమ్మి ఆకులు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం పలు చోట్ల రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరిగిన ఈ వేడుకను చూసేందుకు చిన్నారులు, మహిళలు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాంచారిపేట గ్రామంలోఅశోక విజయదశమీ వేడుకలు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు20/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకోండుర్ మండలం నాంచారిపేట గ్రామం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నరేష్ సామ్రాట్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ అశోక దమ్మ విజయదశమిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అశోకుడు కళింగ యుద్ధాన్ని చేసిన అనంతరం జరిగిన హింసని విడనాడి బౌద్ధాన్ని తీసుకొని సమ సమాజంపైన ప్రేమతో ప్రజల బాగు కోసం 10 రోజులు సేవ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ఆయన చేసిన కార్యక్రమాలను బౌద్ధాన్ని విస్తరించిన విధానాలను ప్రజల మధ్యలో ప్రేమను అభిమానాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంచే కార్యక్రమాలను గుర్తు చేయడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్,గంధమల్ల రామచందర్, జహంగీర్, యాదయ్య, రాజు, అశోక్, లింగస్వామి , హరీష్, మధు, గణేష్, కరుణాకర్,సంపత్, పవన్ ,కిష్టయ్య, లక్ష్మీ, సాయి యాదవ్, యువత, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దసరా వేడుకలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)ః

ఖమ్మం: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు రావాలని, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు సారథ్యంలో తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ పార్టీ మరింత బలమైన శక్తిగా అవతరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు, జిల్లా ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, దేశ ప్రజలు కరువు, ప్రకృతి వైపరీత్యాలు వంటి ఇబ్బందులను అధిగమించి సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ శుభసందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు బెల్లం వేణుగోపాల్, సామినేని హరిప్రసాద్, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, బంక మల్లన్న, బలుసు మురళీకృష్ణ, సద్దాం, యలమద్ది రవి, రఫీ, చీకటి రాంబాబు, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.


జమలాపురం శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి దంపతులు

మీడియా టుడే ఎర్రుపాలెం:



దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి దంపతులు జమలాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఆలయ వేద పండితులు ఆలయ మర్యాదలతో దంపతులకు మంగళ వాయిద్యములతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలను స్వామివారి శేషు వస్త్రములు అందజేశారు. నేడు అమ్మవారికి రాజరాజేశ్వరి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు అన్నపూర్ణ సత్రంలో సుమారు 1000 మంది కి అన్నదానం చేశారు.సాయంత్రం 5-10 నుండి వకుళా మాత స్టేడియం నందు సెమీ శమీపూజ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ, వకులమాత స్టేడియం నిర్మాణ దాతలు తుళ్లూరు కోటేశ్వరరావుదంపతులు, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ మరియు గరుడాలయ నిర్మాణదాత మూల్పూరి శ్రీనివాసరావు, తాసిల్దార్ సునీత ఎలిజిబెత్,ఎంపీడీవో ఎం శారదా దేవి, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచులు బొగ్గుల గోవర్ధన రెడ్డి, ముక్కర రామకృష్ణారెడ్డి, అనుమోలు కృష్ణారావు,తదితర ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ స్వాగతం పలికి, విజయదశమి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు.

కూకట్ పల్లి లో అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

వడ్డేపల్లి రాజేశ్వరరావు





కూకట్‌పల్లి, అక్టోబర్ 20(మీడియా టుడే ప్రతినిధి)ః

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిర్వహించిన శరన్నవరాత్రుల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో వేద ఆశీర్వచనాలు అందించి, వడ్డేపల్లి రాజేశ్వరరావును సన్మానించారు. దసరా పండుగ సందర్భంగా వాహన పూజలో భాగంగా తమ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులతో సహా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం విధి నిర్వహణలో భాగంగా తమను గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేస్తున్న డ్రైవర్లు, సిబ్బంది ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, వారి ప్రయాణాలన్నీ సురక్షితంగా సాగాలని ఆకాంక్షించారు.విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సిరిసంపదలు నింపాలని అమ్మవారిని ప్రార్థిస్తూ కూకట్‌పల్లి ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





ఆలేరు ఆర్సీ, అక్టోబరు20/మీడియా టుడే:

దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తన కుటుంబ సభ్యులు, సిబ్బందితో కలిసి పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయుధ పూజ నిర్వహించి, విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సైదాపురం గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించి, అక్కడ దుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం వాహనాలకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే , సైదాపురం గ్రామంలోని జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. విజయదశమి పర్వదినాన జమ్మి ఆకులను పంచుకున్నారూ.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, ఆలేరు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

వన్నారంలో వైభవోపేతంగా విజయదశమి వేడుకలు

-గ్రామ దేవతలకు ఘనంగా పూజలు, సంప్రదాయ బలిదానం

-జమ్మి చెట్టుకు పూజలు చేసి అలాయ్-బలాయ్ తీసుకున్న గ్రామస్తులు

-పాల్గొన్న ఓసీ ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు





మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 20ః

?మానకొండూర్ నియోజకవర్గం లోని వన్నారం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా) పర్వదిన వేడుకలు కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల పరిధిలోని వన్నారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో సీనియర్ సిటిజన్, ఓసీ ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.**డప్పు చప్పుళ్లతో శోభాయాత్ర:**పండుగ సందర్భంగా ముందుగా గ్రామ దేవతల కూడలి నుంచి డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ గ్రామ భక్తాంజనేయ దేవాలయం మీదుగా శోభాయాత్ర ప్రారంభమైంది. దుర్గామాతకు నూతన వస్త్రాలు సమర్పించే గంగుల రవి నివాసం వరకు మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తిరిగి గ్రామ దేవతల విగ్రహాల ప్రాంగణానికి చేరుకున్నారు.**సంప్రదాయ పూజలు -- బలిదానం:**పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాల ప్రకారం గంగుల రవి చేతుల మీదుగా గ్రామ దేవతలకు నైవేద్యాలు, వాయినాలు సమర్పించారు. అనంతరం గ్రామ పెద్ద బాకారపు ఓదెలుకు శాలువాతో సత్కరించి, నూతన వస్త్రాలు కప్పి పూజలు జరిపించారు. ఈ క్రమంలో భారీ జనసందోహం మధ్య గ్రామ దేవతల సమక్షంలో గ్రామ వీఆర్ఏ మద్దెల స్వామి శాస్త్రోక్తంగా గొర్రె పొట్టేలును బలిదానం చేశారు.**జమ్మి పూజ -- అలాయ్-బలాయ్:**అనంతరం గ్రామస్తులంతా శోభాయాత్రగా స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణ వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రతిష్ఠించిన పవిత్ర జమ్మి చెట్టుకు పోలాడి రామారావు, బాకారపు రాములు, గంగుల రవి తదితరులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు జమ్మి ఆకులను (బంగారంగా భావించి) తెంపుకుని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటూ పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. ఆత్మీయంగా కౌగిలించుకుని అలాయ్-బలాయ్ చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.**ధర్మ విజయానికి ప్రతీక దసరా: పోలాడి రామారావు**ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ.. అధర్మం, అన్యాయం, చెడుపై.. ధర్మం, న్యాయం సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని పేర్కొన్నారు. దుర్గామాత దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ తమ జీవితాల్లో ప్రతి అడుగులోనూ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

నర్సంపేట వాకర్స్ ఆధ్వర్యంలో ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

నర్సంపేట మీడియా టుడే అక్టోబర్ 20ః

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని నర్సంపేట వాకర్స్ ఆధ్వర్యంలో ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రతిరోజూ నడకను అలవాటుగా చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆనందంగా జీవించాలని సూచించారు.నిత్యం నడక ద్వారా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, విజయాలు, సంతోషాలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో,



ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సదానందం, సంకినేని కృష్ణ తో పాటు వాకర్లు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దసరా వేడుకలు

-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు రావాలని, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు సారథ్యంలో తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ పార్టీ మరింత బలమైన శక్తిగా అవతరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు, జిల్లా ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, దేశ ప్రజలు కరువు, ప్రకృతి వైపరీత్యాలు వంటి ఇబ్బందులను అధిగమించి సుభిక్షంగా ఉండాలని



అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ శుభసందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు బెల్లం వేణుగోపాల్, సామినేని హరిప్రసాద్, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, బంక మల్లన్న, బలుసు మురళీకృష్ణ, సద్దాం, యలమద్ది రవి, రఫీ, చీకటి రాంబాబు, రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

రాంటెక్‌లో ఘనంగా 70వ ధమ్మ చక్ర పరివర్తన దివాస్ వేడుకలు

- తెల్ల దుస్తుల్లో బౌద్ధుల శాంతి యాత్ర.. జై భీమ్ నినాదాలతో మార్మోగిన గ్రామం

ముధోల్ అక్టోబర్ 20మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఃి

నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలో 70వ ధమ్మ చక్ర పరివర్తన దివాస్ వేడుకలను బౌద్ధ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బౌద్ధ సంప్రదాయాల ప్రకారం వివిధ కార్యక్రమాలు చేపట్టారు. బౌద్ధ ప్రజలు తెల్లని దుస్తులు ధరించి, పంచశీల, నీలి జెండాలను చేతబట్టి, బుద్ధుని విగ్రహాన్ని పట్టుకొని గ్రామంలో శాంతి యాత్ర నిర్వహించారు.బుద్ధం.. ధమ్మం.. సంఘం శరణం గచ్ఛామి అంటూ బౌద్ధులు చేసిన నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శాంతియాత్ర కొనసాగింది. బుద్ధుని బోధనలు, శాంతి, సమానత్వం, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రజలకు చాటిచెప్పేలా ఈ యాత్ర సాగింది.బుద్ధునికి కొవ్వొత్తులతో నివాళులుశాంతి యాత్ర అనంతరం బౌద్ధ సంప్రదాయాల ప్రకారం బుద్ధుని విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గ్రామ ఉపసర్పంచ్ జిడ్డు భూమన్న పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బౌద్ధ ప్రజలు, అంబేద్కర్ అభిమానులు జై భీమ్ నినాదాలు చేశారు.అనంతరం బౌద్ధ ప్రజలు పంచరంగుల జెండాలతో పాటు నీలి జెండాలను ఆవిష్కరించారు. ధమ్మ చక్ర పరివర్తన దివాస్ ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ బౌద్ధ ధర్మం గొప్పతనాన్ని, బుద్ధుడు చూపిన శాంతి మార్గాన్ని స్మరించుకున్నారు.అశోక చక్రం, ధమ్మ చక్ర పరివర్తన దివాస్



ప్రాముఖ్యతపై ప్రసంగాలుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించడం భారత చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. 1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్‌లోని దీక్షాభూమిలో అంబేద్కర్ తన అనుచరులతో కలిసి బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని గుర్తుచేశారు. కులవివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం ఆధారంగా సమాజం నిర్మించాలనే సందేశాన్ని ఆయన అందించారని వివరించారు.గౌతమ బుద్ధుడు బోధించిన అహింస, కరుణ, ప్రజ్ఞ, సమానత్వం వంటి సూత్రాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. అశోక చక్రం ధర్మం, న్యాయం, నిరంతర పురోగతికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బౌద్ధ ధర్మంలోని పంచశీల సూత్రాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ, సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు.ధమ్మ చక్ర పరివర్తన దివాస్‌ను ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా బుద్ధుడు, అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించవచ్చని తెలిపారు. యువత విద్యకు ప్రాధాన్యతనిస్తూ, మూఢనమ్మకాలకు దూరంగా ఉండి, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.రాంటెక్ గ్రామంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బౌద్ధ ప్రజలు, అంబేద్కర్ అభిమానులు పాల్గొని ధమ్మ చక్ర పరివర్తన దివాస్‌ను ఘనంగా జరుపుకున్నారు.

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధపూజ కార్యక్రమం

-ఆయుధపూజలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటీ అర్మ్డ్ రిజర్వ్డ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ కార్యక్రమంలో పాల్గొని పోలీస్ శాఖ ఆయుధాలు, వాహనాలకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించిన పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏ ఆర్ అడిషనల్ డిసిపిలు కుమారస్వామి, విజయబాబు, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఎస్బీ ఏసీపీ మహేష్,




ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, శంకర్, అశోక్ పాల్గొన్నారు.

ఎలుకుర్తి హవేలీలో పంచాయతీ సిబ్బందికి దసరా కానుకలు

మూడేళ్లుగా గ్రామానికి డాక్టర్ మార్త రమేష్ సేవలు అభినందనీయం-సర్పంచ్ దివ్యభారతి

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ఃి

గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జను దివ్యభారతి మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా డాక్టర్ రమేష్ గ్రామానికి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఏడాది గ్రామ పంచాయతీ సిబ్బందిలో 11 మందికి



ఒక్కొక్కరికి రెండు జతల వస్త్రాలు అందిస్తున్నారని తెలిపారు.పాఠశాలలు, దేవాలయాల బ్రహ్మోత్సవాలకు సహకారం అందించడంతో పాటు పేదలకు ఆర్థిక సాయం చేస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల సురేష్ బాబు, డుకిరే రమేష్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి ఐలోని అభిషేక్,తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తనయుడు, బిజెపి నియోజకవర్గ యువ నేత ఆశిష్ గౌడ్



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 20

పటాన్ చెరువు పట్టణంలో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపల వద్ద పటాన్ చెరు మాజీ ఎమ్మెల్యే టి నందిశ్వర్ గౌడ్ తనయుడు, బిజెపి పటాన్ చెరు నియోజకవర్గ యువ నేత టి.ఆశిష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఆశిష్ గౌడ్ కు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆశిష్ గౌడ్ మాట్లాడుతూ హిందువులందరూ నవరాత్రుల సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, దేవి కృపకు పాత్రులు కావాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారాని తెలిపారు. ఆశిష్ గౌడ్ వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 2 : పూజలో పాల్గొన్న ఆసీస్ గౌడ్

బురెడ్డిపల్లి గ్రామంలో జమ్మిచెట్టుకు దర్శించుకున్న గద్వాల ఎమ్మెల్యే దంపతులకు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 20)ఃి

గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండలపరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామంలో పల్లకి సేవలో జమ్మిచెట్టు కు గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి శమీ పత్రం ఇచ్చి ప్రజలకు పంచి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీశ్రీశ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహం పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు గ్రామంలోని ప్రజలకు శమీ పత్రం ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ పర్వదినాన్ని మీరందరు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలు రైతులందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దేవుని కోరుకున్నారు మహిళాలు చిన్నారులు సరదాగా సెల్ఫీలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ విజయ్ గ్రామ పెద్దలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరెడ్డిగూడెంలో ఘనంగా దుర్గామాతా శోభాయాత్ర

గరిడేపల్లి :అక్టోబర్ 20: మీడియా టుడే:



పరెడ్డిగూడెం గ్రామంలో విజయదశమి దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక కోలాహలం నడుమ నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు, పుర వీధుల్లో నిర్వహించిన శోభాయాత్రలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ శోభాయాత్రలో స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా చెక్కభజనలు చేస్తూ, తాళాల శబ్దాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ యాత్రను ముందుకు నడిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, మహిళల చెక్కభజనల నడుమ భక్తులు చేసిన “జై భవానీ.. జై జై భవానీ” జయజయధ్వానాలతో పరెడ్డిగూడెం గ్రామం మారుమోగింది. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా విజేతకు అంబేద్కర్ యూత్ ప్రతినిధులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతిగా స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో, కులమతాలకు అతీతంగా సమైక్యతతో ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, దుర్గామాత ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. యాత్ర పొడవునా మహిళలు అమ్మవారికి నీరాజనాలు అర్పించి మొక్కుబడులు చెల్లించుకోగా, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

మహా అన్నదాన కార్యక్రమం



నడిగూడెం, అక్టోబర్ 20. మీడియా టుడే;

విజయదశమి పర్వదినాన ఈరోజు బృందావనంపురం లో నవభారత్ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ్రజు పుట్ట మహేష్ గారు రేపాల పురుషోత్తం గారు పుట్టా రమేష్ గౌడ్ మాజీ PACS చైర్మన్ పుట్ట శ్రీనివాసు శ్రీ్రజు పుట్ట శేఖర్ భూపతి వెంకటేశ్వర్లు పుట్ట వెంకటేశ్వర్లు పుట్ట రాంబాబు బెల్లంకొండ నవిను నవభారతి కమిటీ సభ్యులు అదేవిధంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాగిత రామచంద్రాపురంలో జమ్మి చెట్టు పూజలు



నడిగూడెం, అక్టోబర్ 20. మీడియా టుడే,:నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి అమ్మవారి మండపం వద్ద జమ్మి చెట్టు పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు పాల్గొని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నడిగూడెం, అక్టోబర్ . మీడియా టుడే:
మండలంలోని వల్లాపురం నుండి శ్రీరంగాపురం వరకు నూతన బీటీ రోడ్ల నిర్మాణం కొరకు 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటానికి వల్లాపురం గ్రామ సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి హాజరై మాట్లాడుతూ....గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ని పక్కన పెడితే నేడు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం లో గ్రామాలకు బిటీ రోడ్డు లు, డ్రైనేజ్ వ్యవస్థ ను, పేద వారికీ ఇందిరమ్మ ఇండ్ల తో పాటు,ప్రజా సంక్షేమం జరుగుతుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కళింగ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విజయదశమి వేళ సైదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు

ఆయుధాలు, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు





మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవి అక్టోబర్ 20 : సైదాపూర్ మండల విజయదశమిపర్వదినాన్నిపురస్కరించుకుని సైదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కొప్పుల స్వాతి ఆధ్వర్యంలో మంగళవారం ఆయుధ పూజ, వాహన పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పండితుడి మంత్రోచ్ఛారణల నడుమ పోలీసు ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. పండుగనుపురస్కరించుకుని పోలీసు సిబ్బంది సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.

ఎల్కుర్తిలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

నిమ్స్ ఆసుపత్రి లైజనింగ్ అధికారి డాక్టర్ రమేష్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 20: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గీసుగొండ మండలం ఎల్కుర్తి గ్రామంలోని దుర్గామాతను నిమ్స్ ఆసుపత్రి లైజనింగ్ అధికారి డాక్టర్ రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత అమ్మ వారి సేవలో తరిస్తున్నందుకు,అందరికి వ్యక్తిత్వ వికాసం,మానసిక వికాసం తోడ్పాటుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు.గ్రామంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్ద సంఖ్యలో భక్తులు దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో సాయి,వంశీ,కృష్ణ,హరికృష్ణ,అఖిల్,పృథ్వీ, మణికంఠ, రఘు,రాము,తదితరులు,యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మంథనిలో విశ్వ హిందూ పరిషత్ - భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధపూజ

మంథని, అక్టోబర్ 20 (మీడియా టుడే) :
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గామాత మండపం ప్రాంగణంలో మంగళవారం విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా ఆయుధపూజ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆయుధపూజ అనేది శక్తి, ధైర్యం, క్రమశిక్షణ, ధర్మరక్షణకు ప్రతీక అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హిందూ యువత దేశభక్తి జాతీయత భావం కలిగి హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం కలిగిన యువత తయారు కావాలని, యువతలో దేశభక్తి, సేవాభావం, ధర్మంపై అవగాహన పెంపొందించాలని బజరంగ్ దళ్ బృందాలు మరింత క్షేత్రస్థాయిలో పెరగాలని ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మంథని ప్రఖండ అధ్యక్షుడు రావులసతీష్, ధర్మ జాగరణ ప్రముఖ్ కనుకుంట్ల స్వామి, కార్యదర్శి నామిని నగేష్, సత్సంగ్ ప్రముఖ్ కొమురవెల్లి హరీష్, భజరంగ్‌దళ్ సంయోజక్ నరేడ్ల రాజేష్, సహ సంయోజకులు.బోగేసందీప్.జెంబోజు సాయి. ప్రచారక్ తూర్పటి



రాము, మందిర్ ప్రముఖ్ మెడగొని రాజమౌళి, భజరంగ్‌దళ్ సభ్యులు తాటిరాము.రాంబాబు., అభిషేక్, రాజ్‌కుమార్, దేవన్ష్‌తో పాటు మాల స్వాములు రోషన్.గగన్. తుండ్లా సంతోష్. మంత్రపురి హిందూబంధువులు పాల్గొన్నారు.

వట్టిపల్లిలో వైభవంగా విజయదశమి వేడుకలు

చెడుపై మంచి విజయం సాధించిన విజయదశమి.. జమ్మి పూజలతో పండుగ సందడి





జగదేవ్‌పూర్, అక్టోబర్ 20 (మీడియా టుడే):
చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు నూతన దుస్తులు ధరించి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతల విద్యాధర్, ఉపసర్పంచ్ నాగరాజు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం గ్రామస్తులు జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకుంటూ, ఒకరినొకరు ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కనకయ్య, రాములు, ఎల్లయ్య, రమేష్, నర్సింలు, నాగరాజు, బాల్ రాజు, వెంకటయ్య, అశోక్ , బాలయ్య,గణేష్ ,సూరితో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖా.. లేక నిర్లక్ష్యాల శాఖా

- అడెల్లి పోచమ్మ జాతర పోస్టర్లలో '2024' డ్రామా

- చివరకు పెన్నుతో దిద్ది సరిపెట్టేశారు.. ఇదేనా ప్రజాధికారుల తీరు

సారంగాపూర్, అక్టోబర్ 21మీడియా టుడే :
భక్తుల సెంటిమెంట్లతో, ఆధ్యాత్మిక వేడుకలతో అధికారులకు ఎంత నిర్లక్ష్యమో తెలిపే సంఘటన నిర్మల్ జిల్లా అడెల్లి శ్రీ మహా పోచమ్మ జాతరలో చోటుచేసుకుంది. జాతర ముగిశాక వెలుగులోకి వచ్చిన ఈ పోస్టర్ వ్యవహారం దేవాదాయ శాఖ పనితీరును అద్దంలో చూపుతోంది. **- అధికారుల 'మార్కర్' తెలివితేటలు:** గంగనీళ్ల జాతర ముగింపు తేదీ '18-10-2026' కు బదులుగా '18-10-2024' అని ముద్రించారు. వేల సంఖ్యలో ప్రింట్ అయిన పోస్టర్లను మార్చడానికి ఖర్చు అవుతుందని భావించారో ఏమో గానీ, అధికారులు తమ తెలివితేటలతో 24 పైన మార్కర్‌తో '26' అని రాత్రికి రాత్రే దిద్దేసి పబ్లిసిటీకి విడుదల చేశారు. **- ప్రజలను తప్పుదోవ పట్టించడమే:** ఇలా



మార్కర్లతో దిద్దిన పోస్టర్లనే జాతర ప్రారంభానికి ముందే పరిసర ప్రాంతాల హోటళ్లలో, ప్రధాన కూడళ్ళలో అంటించారు. పవిత్రమైన జాతరల వేళ ఇలాంటి పొరపాట్లు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. అసిస్టెంట్ కమిషనర్, ఈవో స్థాయి అధికారులు ఉండి కూడా ఈ రకమైన బాధ్యతారాహిత్యానికి పాల్పడటంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భక్తులు స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

హుస్నాబాద్ లో వైభవంగా విజయదశమి వేడుకలు మంత్రి పొన్నం ప్రభాకం





మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 20 :
హుస్నాబాద్ నియోజకవర్గం లోని మంత్రి పొన్నం ప్రభాకర్ చెడుపై మంచి సాధించిన జరుపుకునే విజయదశమి (దసరా) పర్వదిన వేడుకలు మంత్రి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రశాంత వాతావరణం లో ఘనంగా జరిగాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ ఆఫీస్ లో విజయదశమి జమ్మి పూజ నిర్వహించారు. డప్పు సప్పులతో పండుగ సందర్భంగా ముందుగా గ్రామ దేవతలకు నుంచి డబ్బులు చప్పులు నూతన వస్త్రాలు మహిళలు యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివెల్లి ఊరేగింపుతో నిర్వహించారు. అనంతరం తిరిగి గ్రామ దేవతల విగ్రహాలకు సాంప్రదాయ పూజలు బలిదానం పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం సంప్రదాయాల ప్రకారం మంత్రి పొన్నం ప్రభాకర్ మీదిగా గ్రామ దేవతలకు నైవేద్యాలు వాయినాలు సమర్పించి అనంతరం గ్రామ పెద్దలు అధర్మం న్యాయం అన్యాయం ధర్మం సాధించిన విజయానికి ప్రత్యేకగా విజయదశమి అని పేరు పేర్కొన్నారు. దుర్గామాత దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు, ఆయు ఆరోగ్యాలు ఐశ్వర్యాలు వెల్లి విజయాలని ఆకాంక్షిస్తున్నారు. ప్రజలందరూ తమ జీవితంలోని ప్రతి అడుగులోని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ఆయన తెలిపారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. విజయ దశమి పాలపిట్ట కేవలం ఒక పక్షి కాదు అనేది మన విజయానికి ప్రతీకారం పాండవులు అజ్ఞాతవాసం తర్వాత ఆయుధాలు తీసుకునేటప్పుడు జమ్మి చెట్టు మీది నుంచి తూర్పు దిక్కుగా ఎగిరిన పక్షి ఈ పాలపిట్ట అప్పటినుంచి దసరా రోజున పాలపిట్టను చూస్తే విజయం మన వెంటనే ఉంటుందని నమ్మకం, నీలకంఠం రైతుబిడ్డ అని పిలిచే ఈ పక్షి మన తెలంగాణ రాష్ట్రంలో పక్షిగా దీన్ని చంపడం పాపం చూడటం పుణ్యం, ఈ దసరాకి దాన్ని బంధించడం కంటే దూరం నుంచి చూసి దండం పెట్టండి. ఇదేం మీదే.

నాగారంలో వైభవంగా విజయదశమి వేడుకలు

చెడుపై మంచి విజయం సాధించిన

విజయదశమి.. జమ్మి పూజలతో పండుగ సందడి



**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఃఃః